క్లుప్తంగా

చికిత్స పొందుతూ మహిళ మృతి

కోటబొమ్మాళి: పాముకాటుతో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన రైతు చింతాడ చల్లమ్మ (46) ఈ నెల17వ తేదీన పొలంలో మినపచేను తీస్తుండగా పాటుకాటేసింది. చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందారు.

అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



శివాలయం వద్ద అయ్యప్పస్వామి విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు

కంచిలి: అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం జరుపుకున్నారు. మండల కేంద్రం కంచిలిలోని శివాలయం ఆవరణలో ఎస్.ఎం.పురం సన్నిధానం భక్తులు ఆధ్వర్యంలో, రాధాకృష్ణ ఆలయంలో కంచిలి సన్నిధానం భక్తుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



సాయం అందిస్తున్న సేవా సమితి సభ్యులు

వజ్రపుకొత్తూరు: పెద్ద సుమ్మాదేవి గ్రామానికి చెందిన 18 నెలల చిన్నారి ఇరోతు వితిక మెదడు వ్యాధి (హిమోఫిలియా)తో బాధపడుతోంది. ఈ విషయం తెలుసుకున్న యువతరం సేవా సమితి సభ్యులు రూ. 15 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని చిన్నారి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేసి వైద్యం కోసం ఖర్చు చేయాలని కోరారు. సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి, ఉపాధ్యక్షుడు లింగరాజు, అన్నెపు లక్ష్మణ్‌రావు, విఘ్నేశ్వరరావు, నిహాల్, రవి కోనేటి దుర్గారావు, గురుమూర్తి ఉన్నారు.

వల్లభుని దర్శించుకున్న మంత్రి సీదిరి



కీర్తనలు ఆలపిస్తున్న మంత్రి అప్పలరాజు

మందస: ఉద్దానం ఆరాధ్యదైవం శ్రీమత్స్యవల్లభనారాయణస్వామిని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం రాత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు మంత్రి అప్పలరాజుకు ఆహ్వానం పలికారు. పూజలు అనంతరం ఆయన స్వామి వారి సన్నిధిలో సంకీర్తనాలపించారు. రాగ, తాళ, భావయుక్తంగా అప్పలరాజు ఆలపించిక కీర్తనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఎంపీపీ డొక్కరి దానయ్య, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, సర్పంచ్ మామిడి సింహాద్రి ఉన్నారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

టెక్కలి రూరల్: ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని టెక్కలి ఎస్ఐ-2 వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహణ కల్పించారు. విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని, వాహన రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏఎస్సై కేశవరావు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పొందూరు: మండలంలోని వావిలపల్లిపేటలో ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్ సోమవారం తెలిపారు. ఈ నెల 26 నుంచి మే 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150లు, ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.200 రుసుం చెల్లించాలన్నారు. దరఖాస్తు కాపీ డాక్యుమెంట్‌ను వావిలపల్లిపేట మోడల్ స్కూల్‌కు అందించాలన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం సృష్టించాలి

● ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కాశీబుగ్గ: మున్సిపాలిటీ వీధిలో ప్రచారం చేస్తున్న బోనెల రాము, రవికుమార్, సురేష్



వజ్రపుకొత్తూరు రూరల్: సీతాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



కంచిలి: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న పిరియా విజయ

కంచిలి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 'ఫ్యాన్' ప్రభంజనం సృష్టించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కంచిలి మండలం జలంత్రకోట పంచాయతీ పరిధిలో ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. చెరువు పనులు చేస్తున్న ఉపాధిహామీ వేతనదారులను కలిసి ఓటును అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, ప్రకాశ్ చంద్ర పండా, దుర్గాసి ధర్మారావు, కొయిరా గౌడో ఉన్నారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డు శివాజీనగర్‌లో కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్, వార్డు ఇన్‌చార్జి అంబటి ఆనంద్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పలాస శాసన సభ అభ్యర్థిగా డాక్టర్ సీదిరి అప్పలరాజుని, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సనపల సింహాచలం, జిల్లా ప్రధాన కార్యదర్శి బడగల బాలచంద్రుడు, జేసీఎస్ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, అధికార ప్రతినిధి శిష్టు గోపి, కోఆప్షన్ మెంబర్ బమ్మిడి సంతోష్, బూత్ కన్వీనర్ గజ్జి బాలయ్య, మద్దు కామేష్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయం పరిధిలో కౌన్సిలర్ బోనెల రాము, మల్లా రవికుమార్, రాజాం సురేష్‌కుమార్ ప్రచారం చేశారు.

వజ్రపుకొత్తూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటును వేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి తమ్మినాన శాంతారావు అన్నారు. పెద్దబొడ్డపాడు, సీతాపురం గ్రామాల్లో సర్పంచ్ తమ్మినాన ఢిల్లీరావు సమక్షంలో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. మాజీ సర్పంచ్ ఉప్పాడ ఆనందరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు తమ్మినాన అప్పారావు, బూత్ కన్వీనర్ యదళ్ల రాజారావు, ఉదయ్ ఉన్నారు.

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ 17 వార్డు లాలాపేటలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు, నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కౌన్సిలర్లు టెంక లక్ష్మి, పార్టీ నాయకులు లోకేష్ ఉన్నారు.

సోంపేట: శ్రీకాకుళం లోక్‌సభ అభ్యర్థి పేరాడ తిలక్, ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పిరియ విజయ గెలుపునకు పార్టీ ప్రజాప్రతినిధులు కృషిచేయాలని పార్టీ నాయకుడు పేరాడ రమేష్ కోరారు. టెక్కలి నియోజకవర్గ నేతలతో కలిసి సోంపేట మండలం ప్రచారాన్ని నిర్వహించారు. సోంపేట, బెంకిలి, జింకిభద్ర, పలాసపురం, బారువ, గొల్లగండి, ఇస్కలపాలెం, రుషికుద్ద పంచాయతీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీ సభ్యుడు తడక యశోద, పార్టీ నాయకులు నగిరి ప్రభావతి, పొడుగు కామేష్, ధర్మారావు, తడక జోగారావు, పిరియా దేవిక, తామాడ పద్మావతి, యర్ర రజని, నాగం భాస్కరరావు, బైపల్లి రామారావు, సందిరాజు, కర్రి కామేశ్వరరావులను కలిసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

సోంపేట: మండలంలోని బెంకిలి, జింకిభద్ర, బారువ పంచాయతీల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ పర్యటించారు. ఎంపీపీ నిమ్మన దాస్‌తో కలిసి ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, సర్పంచ్‌లు యర్ర రజనీ, తామాడ పద్మావతి, పిరియా దేవిక, పార్టీ నాయకులు మద్దు రాజారావు, పొడుగు కామేష్, నగిరి బెనర్జీ, కర్రి సత్యం, సాహుకారి జానీ, కోట రాజు, తట్ట షణ్ముఖరావు, అనంత్ పెద్ద కోట, ఎన్ని అజయ్ పాల్గొన్నారు



ఇచ్ఛాపురం: లాలాపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

పలాస: చినంచలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేసి మంత్రి సీదిరి అప్పలరాజును గెలిపించాలని కోరారు. జేసీఎస్ కన్వీనరు దువ్వాడ రవి తదితరులున్నారు.



సోంపేట సర్పంచ్ ప్రభావతిని కలిసిన పేరాడ రమేష్ తదితరులు



సోంపేట: బెంకిలిలో వేతనదారులతో మాట్లాడుతున్న పిరియా విజయ



పలాస: ప్రచారంలో నాయకులు

'బీసీలను మోసం చేస్తున్న శిరీష'



పలాస: టెక్కలిపట్నంలో ప్రచారం చేస్తున్న నాయకులు

పలాస: తరతరాలుగా బీసీలను మోసం చేస్తూ గౌతు శిరీష కుటుంబం పబ్బం గడుపుకుంటుందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ విమర్శించారు. టెక్కలిపట్నం, చినంచల పంచాయితీల్లో మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం సోమవారం చేశారు. సాయికృష్ణ మాట్లాడుతూ.. తాత గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సమరయోధుడు, అది ఎవరు కాదనలేని మాటన్నారు. ఆయన కుమారుడు శివాజీ లచ్చన్న వారసుడుగా చలామణి అయ్యారని, పలాస ప్రాంతం గౌరవించిందని చెప్పారు. ఇప్పుడు గౌతు శివాజీ లచ్చన్న వారసురాలుగా పలాస ప్రాంత ప్రజలకు మోసం చేస్తుందని విమర్శించారు. తరతరాలుగా ఇంకా ఎన్నేళ్లు ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తారని ప్రశ్నించారు. అగ్రకులానికి చెందిన ఇంటి కోడలు శిరీష అని అన్నారు. ఈమె బీసీలకు ఎలా ప్రాతినిధ్యం వహిస్తారని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజల తిరస్కారానికి గత ఎన్నికల్లో గురయ్యిందన్నారు. డాక్టరు సీదిరి అప్పలరాజు ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వ్యక్తని, మరోసారి అవకాశం ఇస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతోందన్నారు. మండల కమిటీ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, పార్టీ నాయకుడు మచ్చ ధనరాజు, జేసీఎస్ కన్వీనరు దువ్వాడ రవి, కంచరాన భాస్కరరావు, చింతాడ మాధవరావు, బమ్మిడి దుర్యోధనరావు, గొర్లె వేణుగోపాలరావు, జి.మోహనరావు, కొర్ల సంతోష్, పినకాన ముకుందరావు ఉన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



నాయకులతో మాట్లాడుతున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతీఒక్కరూ పని చేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. పట్టణంలోని 10, 11 వార్డుల బూత్‌కన్వీనర్లు, కోకన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో వివిధ హోదాలు కలిగిన ప్రతిఒక్కరూ సైనికుల్లా కష్టపడాలన్నారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ప్రచారవిభాగ కమిటీ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ రాంపత్ని చిట్టిబాబు, జేసీఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సాలిన ఢిల్లి, చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ రాంజీ, వార్డు కౌన్సిలర్లు సుగ్గుప్రేమ్‌కుమార్, పల్లంటి మధుమూర్తి, బచ్చు జగన్, పి.తేజేశ్వరరావు, ముఖ్యనేతలు కాళ్లసత్యం, ఎండీ షఫీ, నీలాపు ఢిల్లి, కాళ్ల దేవ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గిరిజనాభ్యున్నతి



ప్రచారం చేస్తున్న నాయకులు

మందస: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనాభ్యున్నతి సాధ్యమని జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, కొండలోగాం ఎంపీటీసీ సభ్యురాలు సవర ఢిల్లేశ్వరి, కుసుమల సర్పంచ్ సవర సుధాకర్ అన్నారు. గిరిజన గ్రామాలైన కుసుమల, బలియాగాం, బంసుగాం గ్రామాల్లో సోమవారం పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ ఎస్టీ విభాగం జిల్లా కార్యదర్శి సవర డొంబురు, క్లస్టర్ ఇన్‌చార్జి నాగేశ్వర బృందావన్, నాగేశ్వర జయరాం, భీష్మ, దాశరధి, జగ్గారావు, వెంకటరావు, ఏసయ్య, నాగేశ్వరరావు, సోమేశు, మికాయిల్ ఉన్నారు.

ఘనంగా చక్రధర పెరుమాళ్ డోలోత్సవం



స్వామి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

కవిటి: బెజ్జిపుట్టుగలోని శ్రీదేవీ, భూదేవీ సమేత చక్రధర పెరుమాళ్‌స్వామి డోలోత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి. 14 రోజులు సాగిన ఉత్సవాల్లో భాగంగా సోమవారం మాఘపౌర్ణమి నాడు చక్రధరస్వామికి డోలోత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పానకం ప్రసాదాన్ని స్వామికి నివేదన చేశారు. భక్తులకు అసౌకర్యం లేకుండా గ్రామసచివాలయం, ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు



పూజ చేస్తున్న పిరియా విజయ

సోంపేట: బారువ మేజర్ పంచాయతీ వాడపాలెం గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి పిరియా విజయ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోలో పౌర్ణమి సందర్భంగా పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎంపీపీ నిమ్మన దాస్ ఉన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ మృతి



భూదేవ్ దొలాయి (ఫైల్)

కంచిలి: కొక్కిలిపుట్టుగ పంచాయతీ ఆముదాలపుట్టుగ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ భూదేవ్ దొలాయి (56) అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతికి పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు సంతాపం తెలియజేశారు.

ఎలుగు దాడి బాధిత కుటుంబాలకు ఆదుకోవాలి



పరామర్శలో జీడి రైతాంగ కమిటీ ప్రతినిధులు

పలాస: ఎలుగుబంటి దాడి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఏపీ జీడి రైతుసంఘం జిల్లా కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్ కోరారు. ఎలుగు దాడిలో మృతిచెందిన అనకాపల్లి గ్రామ జీడిరైతులు చీడిపల్లి మోహనరావు, అప్పికొండ కూర్మారావు కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్దానంలో జీడి రైతులు అనేక మంది ఎలుగు దాడుల్లో మృత్యువాత పడుతున్నా అటవీ అధికారులు కనీస నివారణ చర్యలు చేపట్టడం లేదన్నారు. ఎలుగుబంట్ల సంచార ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేయాలని, వాటి ఉనికికి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని కోరారు. పరామర్శలో రైతు సంఘం ప్రతినిధులు కుత్తుం వినోద్, సాతుపల్లి కృష్ణారావు, కోనేరు గురయ్య, బైపల్లి రామక్రిష్ణ, సూరాడ జోగారావు, సాంబమూర్తి, లోకనాథం, జగన్ ఉన్నారు.

'సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి'



మాట్లాడుతున్న నాయకులు

కోటబొమ్మాళి: మే13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే దోహదపడతాయని వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు అన్నారు. కోటబొమ్మాళిలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో సోమవారం మాట్లాడారు. టీడీపీ నాయకులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడులను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ తరపున పోటీన చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్‌ల విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు అప్పన్న, బమ్మిడి గణపతి, నాయకులు పేడాడ వెంకటరావు, అనపాన బాలకృష్ణ, మూల మోహన్ ఉన్నారు.

4,217 మంది సిబ్బందితో ఎన్నికలకు సిద్ధం

● మీడియా సమావేశంలో ఆర్వో సుదర్శన్‌దొర



మాట్లాడుతున్న ఆర్వో సుదర్శన్‌దొర

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికలకు 4,217 మంది సిబ్బందితో సమాయత్తం అవుతున్నామని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సుదర్శన్‌దొర అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలోని తన చాంబర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న 299 పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో 85 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించామన్నారు. 200 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి మద్యం, డబ్బులు, ఇతరత్రా అక్రమ రావాణా జరుగకుండా ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామాలు టి.బరంపురం, పురుషోత్తపురం, కేధారిపురం, అంపురం జంక్షన్‌లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే రూ.4 లక్షల 54వేలు నగదు, సుమారు రూ.45 వేలు విలువైన మద్యాన్ని తమ బృందాలు పట్టుకున్నాయని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి తప్పని సరిగా 19 రకాల అనుమతులు ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఈవీఎంలు మొరాయిస్తే, మరమ్మతులు చేపట్టేందుకు ముందస్తుగా 12 మంది ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతీ ఒక్కరు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎం.భాస్కర్ అప్పారావు, ఎన్నికల ఉప తహసీల్దార్ బిలివాడ శ్రీహరి ఉన్నారు.

ఆనందాల హోలీ



టెక్కలిలో రంగులు జల్లుకుంటున్న యువకులు

రంగుల పండుగ హోలీని ఆనందంగా ప్రజలు సోమవారం జరుపుకున్నారు. పల్లెలు..పట్టణం తేడా లేకండా తెల్లవారుజామునుంచే యువతీ యువకులు, వృద్ధులు రంగులను చేతపట్టి వీధుల్లో సందడి చేశారు. స్నేహితులతోపాటు కనిపించిన వారిపై రంగులు జల్లుతూ హడావుడి చేశారు. యువకులు ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందంగా గడిపారు.



ఇచ్ఛాపురం రూరల్: భవానీపురం అంగన్‌వాడీ కేంద్రంలో హోలీ వేడుకలు



ఇచ్ఛాపురం: పట్టణంలో హోలీ వేడుకల్లో తొమ్మిదో వార్డు యువత



కంచిలి: మఠం కంచిలిలో హోలీ ఆడుకుంటున్న దృశ్యం



కవిటి: ప్రగడపుట్టుగలో కేరింతలు కొడుతున్న చిన్నారులు



వజ్రపుకొత్తూరు రూరల్: సీతాపురంలో రంగులు పూసుకుంటూ కేరింతలు కొడుతున్న చిన్నారులు

పాండురంగ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: మశాఖపురం గ్రామంలో పాండురంగని ఆలయ నిర్మాణానికి సోమవారం గ్రామస్తులు భూమిపూజ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పిరియా విజయ మాట్లాడుతూ.. పాండురంగని చరిత్ర ఆదర్శవంతమైనదన్నారు. హోమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రంగాల జానీ, పాల దానేశ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి ఉన్నారు.